www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం, 24 నవంబర్ 2023 పేజీలు : 10

# జనసేన అభ్యర్థికి లోకల్‌లో క్యాడర్ కరువు





- ఎన్నికల ప్రచారం ఫుల్లు .... జనాధరణ నీళ్లు....
- ప్రజలను ఆకట్టుకొని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగం....
- బీజేపీతో పొత్తు ఉన్నప్పటికీ ఒకరిద్దరూ తప్ప ప్రధాన నాయకులు దూరం....
- ధరణిలో లోపాలున్నాయి...అది బీఆర్ ఎస్ కు కూడా తెలుసు....
- బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో నేను ఒక్కడిని ....
- సనాతన ధర్మం, సోషలిజం రెండూ నడప గలిగేది జనసేన పార్టీ మాత్రమే

జనసేన అధినేత : పవన్ కళ్యాణ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్: జనసేన ఎమ్మెల్యే అభ్యర్థికి లోకల్ లో క్యాడర్ సహకరించట్లేదని సమాచారం. ఎన్నికల్లో గెలిచేందుకు చేస్తున్న ప్రచారం మాత్రం బాగానే ఉన్నా ఎమ్మెల్యే అభ్యర్థి మాత్రం ఇప్పటి వరకు కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో తిరిగి ప్రచారం చేయకపోవడం ఒక మైనస్ ఐతే , జనసేన వాహనాలు ఉదయం నుండి రాత్రి వరకు మైకుల మోతలతో ఆటోలు తిరుగుతున్నప్పటికీ ఏమాత్రం ప్రజాధరణ పొందలేకపోతోందని పలువురు రాజకీయ విశ్లేషకుల పేర్కొంటున్నారు. ఏదో ఒక పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవాలని కోరికతో తక్కువ సమయంలోనే పలు పార్టీలు మారిన ఘనత ప్రస్తుత జనసేన అభ్యర్థికె దక్కుతుందని చెప్పవచ్చు. గతంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో మిగతా2 లో..



2లో..

# బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ పతనం ఖాయం
- ప్రజా సమస్యలు పట్టించుకోనోళ్లకు పదవులు కావాలా
- కాంటాక్ట్ కార్మికుల వేతన ఒప్పందమునకు కృషి
- బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజల కళ్ళల్లో ఆనందం
- నా జీవితం ప్రజాసేవకే అంకితం
- రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపు దాల్చాలంటే కేవలం సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని రామగుండం శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక ఎన్టిపిసి లేబర్ గెట్ వద్ద ఏర్పాటు చేసిన కాంటాక్ట్ కార్మికుల సమావేశంలో పాల్గొని,ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాంటాక్ట్ కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచారని వారి సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కాంటాక్ట్ కార్మికులు ముందుబాగాన నిలిచి ఉద్యమాన్ని ఉదృతం చేశారని అన్నారు.కాగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కార్మికుల వేతన ఒప్పందమునకు కృషి చేశానని తెలిపారు.గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా కార్మిక హక్కుల డిమాండ్ల కోసం ఎన్టిపిసి యాజమాన్యంతో ఉద్యమించానని ఆయన అన్నారు. సత్యాగ్రహ దీక్షను సైతం చేపట్టానని ఆయన తెలిపారు.ఆ సమయంలో జేఏసీ నాయకులు తనకు మద్దతుగా నిలిచిన విషయం ఆయన గుర్తు చేశారు. కార్మికుల వేతనాల పెంపుదల ఏరియల్స్ అమలు కాకపోతే డిసెంబర్ మూడో తేదీ తర్వాత కార్మికులతో సహా ఉద్యమంలో పాల్గొని,ఎన్ టి పి సి ఉత్పత్తికి ఆటంకం చేస్తానని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఏ విధంగానైతే ఒక్క తాటిపైకి వచ్చారో అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.తనకు పదవులపై ఎటువంటి వ్యామోహం లేదని, ప్రజా సంక్షేమమే ధ్యేయమని ఆయన అన్నారు.గతంలో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఏనాడు కూడా కార్మికుల సంక్షేమం కోసం ఆలోచన చేయలేదని అన్నారు.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ అక్షరం న్యూస్



# కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలి

- కేసీఆర్ ప్రభుత్వంతోనే సింగరేణి కార్మికుల చిరకాల కోరిక 200 గజాల స్థలం సాధ్యం
- వనమా వెంకటేశ్వర రావు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి ఎంపీ : వద్దిరాజు రవిచంద్ర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్: రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్, మరియు ఏరియా వర్క్ షాప్ లోని ఉద్యోగులు టీబిజికేయస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు కొత్తగూడెం ఇంచార్జ్ వద్దిరాజు రవిచంద్ర, అధికార ప్రతినిధి జే.వి.ఎస్ చౌదరి లు పాల్గొన్నారు, ఈసందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కొరకై సింగరేణి సంస్థ లోని ఓ.సి.పి, మైన్స్ మరియు అన్ని డిపార్ట్మెంట్స్ లలో పనిచేయుచున్న ఉద్యోగులందరూ వనమా వెంకటేశ్వర రావు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. గతంలో 5బి షాఫ్ట్ గని మూసి వేస్తాం అంటే వనమా నిరాహార దీక్ష చేపట్టి ఉద్యోగులను ట్రాన్స్ఫర్ చేయకుండా యాజమాన్యంతో మాట్లాడి ఇక్కడే సర్దుబాటు చేశారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని, అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి గా గెలిపిం చుకోవాలని, ముఖ్యంగా ఉద్యోగులకు కావలసిన 200 గజాల మిగతా2 లో..

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

మీడియాలో తప్పుడు పోస్టులు చేసేవారిపై కఠిన చర్యలు : డీఎస్పీ రెహమాన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్: కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంప్ నందు గల వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ వారికి జీహాద్ పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మొద్దని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఎవరో ఆకతాయిలు ఎన్నికల సమయంలో ఈ విధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఒక లెటర్ తయారు చేసి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఈ విధమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇట్టి విషయమై చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని వెల్లడించారు.

# బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం



(మొదటి పేజీ తరువాయి)

కార్మికుని బిడ్డగా కార్మిక సమస్యలు తెలిసిన వ్యక్తిగా అసెంబ్లీలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు మాట్లాడినట్టు ఆయన గుర్తు చేశారు. 55 ఏళ్ల కాంగ్రెస్ దుర్మార్గపు పాలనలో తినడానికి తిండి లేని పరిస్థితి ప్రజలు ఎదుర్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం 10 ఏళ్ల కాలంలోనే ప్రతి గడపకు సంక్షేమాన్ని చేరవేస్తూ ప్రతి ముఖంలో ఆనందం చూశారని అన్నారు. అదేవిధంగా రామగుండంలోని యువత ఉపాధి కోసం పరిశ్రమ శాఖ మంత్రి కేటీ రామారావు చే రూ. 30 కోట్లతో ఐటీ పార్కు, 102 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేయడంతో పాటు అనేక పరిశ్రమల స్థాపనకు కృషి చేసి రామగుండం ఇండస్ట్రియల్ కారిడార్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. మంత్రి కేటీఆర్ రామగుండం దత్తత తీసుకొని మరో సిరిసిల్ల సిద్దిపేట గా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీలు ఆయన గుర్తు చేశారు. కార్మిక ఇబ్బందులను ఏనాడు పట్టించుకోని నాయకులకు కార్మిక ఓట్లను అడిగే అర్హత లేదని అన్నారు. ఏ ముఖం పెట్టుకొని ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని అన్నారు. ఎవరితో అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందో ప్రజలు కార్మికులు ఒక్కసారి ఆలోచన చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల టూరిస్టులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తున్నారని అన్నారు. ఎన్నికలవేళ వస్తు ఎన్నికల తర్వాత హైదరాబాద్కు వెళ్తూ ప్రజా సమస్యలను పట్టించుకోక పోవడంపై వారికి ప్రజలపై ఉన్న మమకారం అర్థమవుతుందని అన్నారు. ప్రజల కష్టాలు కూడా ఆలోచన చేయని వాడు ప్రజల సంక్షేమం కోసం ఏం పని చేస్తాడని అన్నారు. కాగా ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో పై రాష్ట్ర ప్రజానీకం సంతోషంగా ఉందని అన్నారు. రూ. 400లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మి పేరిట ప్రతి మహిళకు రూ. 3000, రైతు బీమా మాదిరిగా రూ. 5 లక్షలతో కెసిఆర్ బీమా ప్రతి కుటుంబానికి ధీమాతో పాటుగా అనేక పథకాలను రాబోయే కాలం అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఎవరి పాలనలో తెలంగాణ గొప్పగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ తల్లి దగ్గర ఎంత భద్రంగా ఉంటుందో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ దగ్గర ఉంటేనే అంత భద్రమని ఆయన అన్నారు. ఒక్క అవకాశం అని వస్తున్న కాంగ్రెస్ వాళ్ళ మాటలు నమ్మి అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రం పతనం ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి ప్రజలు ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. నా జీవితం ప్రజాసేవకే అంకితం అని ఆయన అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మూడో నెంబర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్లు ఎన్వి రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవితా సరోజిని జే.ఎస్.సి ఫోరం నాయకులు ఇజ్జగురి భూమయ్య, చిలుక శంకర్, నాగభూషణం, లక్ష్మన్, నాంసాని శంకర్, చందర్, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# "జనసేన అభ్యర్థికి లోకల్‌లో క్యాడర్ కరువు"

(మొదటి పేజీ తరువాయి)

పని చేసినప్పటికీ పార్టీలు బీఫామ్ ఇవ్వలేదని బీజేపీ పార్టీలో జాయిన్ అయ్యారు. కానీ బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ సీటు జనసేన పార్టీకి ఇవ్వనున్నట్లు తెలుసుకున్న ప్రస్తుత అభ్యర్థి కేవలం మూడు రోజులకే బీజేపీని వదిలి బీఫామ్ కోసం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్ రాకతో ఆయన అభిమానులంతా తమకే ఓటు వేస్తారని స్థానిక అభ్యర్థి ఊహిస్తున్నప్పటికీ కొంతమంది పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రం సరైన అభ్యర్థికి టికెట్ ఇవ్వలేదని పెదవి విరుస్తున్నారు. బీజేపీతో పొత్తు ఉన్నప్పటికీ ఒకరిద్దరూ ప్రధాన నాయకులు తప్ప ద్వితీయ స్థాయి నాయకులు కార్యకర్తలు స్థానిక జనసేన అభ్యర్థికి మద్దతు తెలియజేయడానికి వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఎంతో క్యాడర్ ఉన్న పార్టీల నాయకులకే ఈ సారి జరిగే ఎన్నికల్లో ముచ్చెమటలు పడుతుంటే ఎటువంటి క్యాడర్ లేని జనసేన అభ్యర్థి గెలుపు ఖాయమని ప్రచారం చేసుకోవడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ సాగుతుంది. కాగా గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొత్తగూడెం పర్యటనలో భాగంగా ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో ఆయన ప్రసంగం ప్రజలను ఆకట్టుకొలేదని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.? తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ఏపీలో రౌడీలను, గూండాలను ఎదుర్కొంటున్నా... పవన్ కళ్యాణ్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జనసేన కలిసి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో 8 స్థానాల్లో జనసేన పోటీ చేస్తోంది. 111 స్థానాల్లో ఆ పార్టీ పోటీ బీజేపీకి మద్దతు ఇచ్చింది. ఇందులో భాగంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. తమ పార్టీ అభ్యర్థులతో పాటు కూటమిలో ఉన్న బీజేపీ అభ్యర్థుల తరఫున కూడా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచార షెడ్యూల్?లో భాగంగా.. బుధవారం కొత్తగూడెం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి లక్కినేని సురేందర్ మరియు ఇతర బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం పట్టణ ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన జనసేన ప్రచార సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ద్వార కొత్తగూడెం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ...ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడే ప్రధానమంత్రికి, దేశ ఆర్థిక శక్తిని 10వ స్థానానికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి పై నాకు అపార గౌరవమని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రాలో అధికార పార్టీల ప్రశ్నిస్తున్న వాణ్ణి తెలంగాణలో మార్పు కోరుకుంటానన్నారు. బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో తాను ఒక్కడినన్నారు. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చినవారిలో తాను ఒకడినని అన్నారు. సనాతన ధర్మం – సోషలిజం రెండిటినీ పక్కపక్కన నడపగలిగేది జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ ఎన్నికల్లో జనసేన – బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ఏపీలో రౌడీలను,



గూండాలను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గ పోటీలో సీనియర్ నేత లక్కినేని సురేందర్‌ను నిలబెట్టేందుకు.. కార్తిక్ స్వచ్ఛంగా మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గురించి మాట్లాడటం లేదని కొందరు అంటున్నారనీ గుర్తు చేశారు. బలిదానాలు, పోరాటాలపై ఏర్పడిన రాష్ట్రం.. అలాగే తాను రాష్ట్రంలో పూర్తిగా తిరగలేదు కాబట్టే మాట్లాడలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో అవినీతికి వ్యతిరేకంగా పోరాడే ప్రతి ఒక్కరికీ జనసేన మద్దతు ఉంటుందని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా చెప్పారు. ధరణిలో లోపాలున్నాయన్నారు, అభివృద్ధి ఆంధ్రాలో జరగకపోతే తెలంగాణ యువత నష్టపోతుందన్నారు, మబ్బుల్లో పరిగెత్తే పిడుగులు తెలంగాణ యువత అని, పారిపోరు జెండా పట్టుకుని నిలబడతారని పవన్ పేర్కొన్నారు, శివ అనే 16 ఏళ్ల చెంచు కుర్రాడు యురేనియం తవ్వకాలపై నన్ను కలిశాడు. తెలంగాణ యువత నిప్పు కణిక అనడానికి శివ నిదర్శనం, నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న దాశరథీ కృష్ణమాచార్యులు నాకు స్ఫూర్తి, సనాతన ధర్మం, సోషలిజం రెండూ నడప గలిగేది జనసేన, బీఆర్ఎస్‌ని ఒక్కమాట అనక పోవడానికి కారణం నేను ఇక్కడ తిరగక పోవడం, దశాబ్దం వేచి చూశా, ఆంధ్రాలో అరాచకంపై పోరాటానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాకు స్ఫూర్తి, తెలంగాణలో అణగారిన వర్గాలకు జనసేన అండగా ఉంటోంది, మోదీ నాయకత్వ పటిమ నచ్చి ఆయనకు మద్దతుగా ఉన్నా, ఎవ్వరు వచ్చినా రాక పోయినా దక్షిణాది నుంచి మోదీకి మద్దతుగా ఉంటానని గుజరాత్ వెళ్లికలిశా, భవిష్యత్తు యువత అని చెప్పిన గద్దర్‌కు జోహార్లు, నిధులు, నీళ్ళు, నియామకాలు నినాదంతో వచ్చిన తెలంగాణ అనుకున్న స్థాయిలో లేదు, తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి చేయగలిగేది మోదీ మాత్రమేనని ,మార్పు కోసం జనసేన ,బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)



ఇంటి స్థలంను కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వగానే ఉద్యోగుల చిరకాల కోరిక 200 గజాల స్థలం సాధిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమార్ స్వామి, రాజేశ్వరరావు, చిలక రాజయ్య, ఎస్కే గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, భీముడు, దర్యాసింగ్, కె.వి.రెడ్డి, జయరాజ్, సముద్రాల శ్రీనివాస్, కే.విజయ్ కుమార్, నాగ మోహన్, గోపాల్, సత్యనారాయ ణ, శ్రీమన్నారాయణ, శ్రీకాంత్ శర్మ, పి.ఆర్ సి.రెడ్డి, టి.ఆర్.ఎస్ రాజు, దుర్గ ప్రసాద్, పోశం శ్రీనివాస్, భరత్, కనకం కుమార్, రామారావు, దాసరి రవీందర్, నరేందర్, ఖజాపాష, రమేష్, నరేష్, నాగేశ్వరావు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## లంబాడీల ఆరాధ్య దైవాన్ని అవమానపరిచిన రేవంత్ రెడ్డికి ఓటుతో గుణపాఠం చెబుతాం

**- ఓడిసిఎంఎస్ ఛైర్మెన్ గుగులోతు రామస్వామి నాయక్**

**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ నవంబర్ 23 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లంబాడీలను ప్రతి సభలో హీనంగా నీచంగా చూస్తూ ఆఖరికి మా ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ ను అవమానపరిచే విధంగా ప్రవర్తించడంపై ఖానాపురం మండల వ్యాప్తంగా చైర్మన్ రామస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ రామస్వామి నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి డబ్బు మదంతో ప్రతి సభలో మా లంబాడీ జాతిని హేళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని లంబాడి జాతికి పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో మా లంబాడి కులస్తులు ప్రేమతో మా కుల దైవమైనా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫోటోను బహూకరిస్తుంటే దానిని బయటకి నెట్టి వేయడం, అక్కడ ఉన్న లంబాడ నాయకులను నెట్టివేయడం తన అహంకార తనానికి నిదర్శమనీ, డబ్బు మదంతో దురుసు ప్రవర్తన, అలాగే గతంలో లంబాడీలు సుక్కా ముక్కకు ఆశపడే జాతి అని అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై తను ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేక ఎజెండా మోగించడం కోసం తెలంగాణ లంబాడి జాతి మొత్తం ఏకం కావాలని చైర్మన్ గూగుల్ రామస్వామి నాయక్ పిలుపునిచ్చారు.

– లంబాడి సోదరులకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 10% రిజర్వేషన్ తో మమ్మల్ని ఉద్యోగాలతో ఆర్థికంగా బలోపేతం చేస్తూ సామాన్య పేద కుటుంబాలకు త్వరలో గిరిజన బంధు పేరుతో 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ మా ఆత్మగౌరవ ప్రతికైన బంజారా భవన్ ను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటుచేసిన సీఎం కేసీఆర్ పక్షాన నిలబడి కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్తామని తెలిపారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి లంబాడి జాతికి క్షమాపణ చెప్పాలని మరొక్కసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మా కులబాంధవుల చేతిలో భౌతికదాడులు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య జగన్ నాయక్ ఖానాపురం మండల సర్పంచ్లు బాదావత్ బాలకిషన్ ,గుగులోతు సుమన్ నాయక్ ,భూక్య పద్మావతి–వెంకన్న నాయక్ మండల యూత్ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్ నాయక్ నాయకులు తేజావత్ బాలు నాయక్ ,తేజావత్ నరేష్ నాయక్, అజ్మీర వినోద్ నాయక్, దేవేందర్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పరకాలలో బిజెపి గెలుపు ఖాయం

-పరకాల పట్టణంలో 26 బూత్ లలో ముమ్మురంగ ప్రచారంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు



**హనుమకొండ/పరకాల/నవంబర్ 22, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గం పరకాల పట్టణంలోని 26 బూత్ లలో బుధవారం బిజెపి శ్రేణులు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పరకాల నియోజకవర్గంలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కి ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గృహలక్ష్మి, దళిత బంధు, బిసి బంధు ,డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా మోసం చేసిన విషయాన్ని ప్రచారం చేశారు. రాక రాక మన తెలంగాణలో ముఖ్యమంత్రి అవకాశం ఒక బీసీ కి దక్కిందని ప్రతి ఒక్కరం ఎన్నో సంవత్సరాల నుండి రాజ్యాధికారం కోసం బహుజనులందరం పోరాటాలు చేసిన ప్రతిఫలంగా బిజెపి ప్రభుత్వం బీసీ బిడ్డకు అధికారమిచ్చిందని, దానిని ప్రతి ఒక్కరం సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి, నియోజకవర్గంలో బిసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల పట్టణ ఎన్నికల కన్వీనర్ దుబాసి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం, బాసాని సోమరాజ్, రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆరే తెలంగాణ కు శ్రీరామ రక్ష

- బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పనిచేయాలి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 23/అక్షరం న్యూస్:** సిఎం కేసీఆర్ రే తెలంగాణ కు శ్రీరామరక్షని రామగుండం నియోజకవర్గంలో బీఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పనిచేయాలని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత,రామగుండం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక మార్కండేయ 8వ కాలనీ అధ్యక్షులు వెలిసోజు రమణ చారి అధ్యక్షతన బి.ఆర్.ఎస్ పార్టీ 8 వ కాలనీ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య ఆధ్వర్యంలో టెంట్ హౌజ్ యూనియన్ నాయకులు ఆడెపు శ్రీనివాస్,నెతుల రాజయ్య,ఎండి జియావుద్దీన్,బుస్స నగేష్,బోర్లకుంట సాగర్,మల్లేష్, వంశీ,లింగమూర్తి,శ్రీనివాస్,కనకయ్య,శేఖర్,,శ్రీనివాస్, నరేష్,జగన్,మహేష్,మురళి కృష్ణ,సతీష్,అనిల్, చందు అదే విధంగా బి.జే.పి పార్టీ సీనియర్ నాయకురాలు తిప్పరవేని స్వరూప,సదానందం,బి.ఆర్.ఎస్ లో చేరారు. వారిని ఎంపీ,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు,గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై పార్టీ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్,కుమార్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు అండగా పల్లా కిరణ్..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్):** స్వర్గీయ కీర్తిశేషులు పల్లా జాన్ రాములు 85వ జయంతిని పురస్కరించుకుని స్థానిక సెంట్ మేరీస్ స్కూల్ ప్రాంగణంలో సి.ఎస్.ఐ దాయాసిస్ వారి బాయ్స్ హాస్టల్లో నివసిస్తున్న నిరుపేద అనాథ పిల్లలకు కొత్త బట్టలు, చాకలెట్స్ మరియు బిస్కెట్స్ పంపిణీ చేసి మరోసారి అభాగ్యులకు అండగా ఉన్న పల్లా కిరణ్... ఇందుకు గాను పిల్లలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# డాక్టర్ మురళి నాయక్ గెలుపు తథ్యం

**- హస్తం గుర్తుకు ఓటేద్దాం**
**అభివృద్ధికి బాటలు వేద్దాం**
**- సొరపు మణికంఠ**



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 23/అక్షరం న్యూస్:** మానుకోట కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని,డాక్టర్ మురళి నాయక్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు సొరపు మణికంఠ అన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని కిష్టాపురం కాలనీలో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు.. మురళి నాయక్ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలన్నారు. సీఎం కేసీఆర్ నియంత పాలనను తెలంగాణ రాష్ట్రం నుండి పారదోలాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నారు. మన భూములను కబ్జా చేసే కబ్జాకోరు కావాలో లేక పేద ప్రజలకు సేవ చేసే నాయకుడు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. మానుకోటలో రౌడీయిజాన్ని పెంచి పోషించిన బిఆర్ఎస్ అభ్యర్థి అమాయకుల జీవితాలలో నిప్పులు పోసాడని ఆరోపించారు. మానుకోట సంపద నంతా దోచుకుని అభివృద్ధి చేశానని చెప్పడం సిగ్గుచేట న్నారు. ప్రజలారా మీ బిడ్డల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ ప్రభుత్వానికిబుద్ధి న్నారు. సెంటిమెంటును పండించి ఓట్లు అడగడానికి వస్తున్న నాయకులను నిలదీయాలని సూచించారు. ఒక్కసారి ఆలోచించండి ప్రజలారా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. సేవకుడు వైద్యుడు విద్యావంతుడు డాక్టర్ మురళీ నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# వాడ బలిజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 23/ అక్షరం న్యూస్:** వాడబలిజ కులస్తులు మత్స్యకార సహకార సంఘంలో సభ్యత్వం తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వి ఆర్ కే పురం గ్రామంలో జరిగిన వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేపలు పట్టుకొని జీవించే వాడ బలిజ కులస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరి అభివృద్ధికి మత్స్యకార పరిశ్రమ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్య ధికంగా నివసిస్తున్న వాడబలిజ కులస్తులకు మత్స్యకార పరిశ్రమ సబ్సిడీపై అందిస్తున్న మోటారు,సైకిలు,బోటు వంటి యంత్ర సదు పాయాలు అందక పోవడంతో అభివృద్ధిలో వెనుకబడ్డారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సంఘం నాయకులు వాడ బలిజ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. స్పందించిన రవీందర్ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకార పరిశ్రమలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మత్స్యకార సంఘంలో సభ్యత్వం తీసుకొని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షులు చింతూరి వెంకట రావు,ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య,రాష్ట్ర యువజన నాయకులు దర్ర దామోదర్,చింతూ రు గాంధీ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గార ఆనంద్,ములుగు మత్స్యకార సొసైటీ అధ్యక్షులు రఘు,వెంకటాపురం మండల మత్స్యకార మార్కెటింగ్ అధ్యక్షులు మేకల బోయిన సాంబశివరావు,గార నాగార్జున,వి ఆర్ కె పురం ఉపసర్పంచ్ దర్ర శివరాణి,బానారి సమ్మయ్య,బానారి మల్లయ్య,అంగాల వెంకట స్వామి,బొల్లె రమేష్,అల్లి నాగేశ్వరరావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాదర్‌పేటలో ఇంటింట ప్రచారం షురూ..

**- ఖాదర్ పేట ప్రజలు నన్ను ఆశీర్వదించండి..**
**- లబ్బర్ స్టాంపు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి.!**
**- ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్..**





**వరంగల్, చెన్నారావుపేట, నవంబర్ 23, అక్షరం న్యూస్:** నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సురేష్ యాదవ్ గురువారం చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ప్రచారం జోరు పెంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతులు మేధావులు వివిధ ప్రజాసంఘాల నాయకులు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలంగాణ ఏర్పడిన కూడా అణిచివేతకు గురవుతూ ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలలో గాని లబ్ధి చేకూరలేదనిఅన్యాయమే గుతుందన్నారు. ఇప్పటికైనా రాచరిక పాలనను దొరపాలనను తరిమికొట్టే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల పక్షాన నిలబడ్డ కావున చెన్నారావుపేట మండల ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఎన్నికలలోనన్ను గెలిపించినట్లయితే నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క మండలాన్ని గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో గొంతెత్తి ప్రభుత్వాలను నిలదీస్తానన్నారు. ఎలాంటి పార్టీలకు వెళ్లకుండా మద్యం డబ్బు ఖర్చు పెట్టకుండా చదువుకున్న విద్యావంతుడుగా నేను మీ ముందుకు వచ్చాను ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రజల పక్షాన గలాన్నివిప్పుతానన్నారు. చిన్నరావుపేట మండల గ్రామాల ప్రజలు మీ అమూల్యమైన ఓటును లబ్బర్ స్టాంపు గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తే మీకు ఎలాంటి కష్టం వచ్చినా మీ కష్టంలో నేను తోడుండి మీ వెన్నంటే ఉంటానని కొనియాడారు.

# నా భవిష్యత్తు మీచేతిలోనే పెట్టినా, నా కట్టే కాలే వరకూ మీతోనే ఉంటా

**- నేను మీతోనే.. మీ మధ్యే ఉంటాను, నన్ను ఎమ్మెల్యే గా గెలిపించండి**
**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్.**



**కరీంనగర్ జిల్లా బ్యూరో,23 నవంబర్ (అక్షరం న్యూస్):** కరీంనగర్ లోని తీగలగుంట పల్లి, మంచిర్యాల చౌరస్తా, వీక్లీ మార్కెట్, లలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. నేను కరీంనగర్ లో పుట్టిన, ఇక్కడే పెరిగిన, నా కట్టె కాలేవరకూ మీతోనే ఉంటా ఈ మట్టిలోనే కలిసిపోతా మీరే నా కుటుంబం నా భవిష్యత్తు మీచేతిలోనే పెట్టిన నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి మీకు సేవ చేసుకుంటా అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ప్రజలను అభ్యర్థించారు కరీంనగర్ లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు అధికారపార్టీ నాయకులు డబ్బును నమ్ముకుంటే నేను ప్రజలను నమ్మకున్ననాని మిమ్మల్ని నమ్ముకున్నని అన్నారు నేను మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అన్నింటికీ అందు బాటులో ఉండే వ్యక్తిని మీతోనే ఉంటా మీ మధ్యనే నడుస్తాన్నారు ఒక్కసారి అవకాశం ఇవ్వమన్నరు నిండు మనసుతో ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు విద్య ,వైద్యం, న్యాయం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య నిర్మాణానికి నాంది పలుకాలని అన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచేలా కృషి చేస్తూ రాబోయే తరాలు నిరుద్యోగ నిర్మూలన నుండి విముక్తి చేస్తామన్నారు విద్య, వైద్యం పూర్తిగా అందరికీ అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు మహిళలకు అన్ని రంగాల్లో సమాన స్థాయి కల్పిస్తామని అన్నారు పెరుగుతున్న ధరలని కట్టడి చేస్తామన్నారు. ప్రజలందరూ మార్పు కోసం చూస్తున్నారు. ఓటు తోనే మార్పు కోరుకుంటున్నారని చేతి గుర్తుకు ఓటు తోనే సాధ్యం అవుతుందని గుర్తుంచు కోవాలని విజ్ఞప్తి చేశారు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ దళారి వ్యవస్థను రద్దు చేయుటకై కొత్త రకం కొనుగోలు విధానం అమలు చేస్తామన్నారు నూతన మార్కెట్ విధానం ప్రవేశపెట్టి రైతుకు మేలు చేస్తూ సమాజాన్ని కాపాడుకోవడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా ఉంటూ భావి భారత నిర్మాణానికి అవకాశం కల్పిస్తారని ఆశించారు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛంద%శీ%గా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించి భారీ మెజార్టీతో నన్ను గెలిపించడానికి నియోజకవర్గ ప్రజానికం అందరూ నాకు సహకరిస్తారని అన్నారు.

## సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**-నోబెల్ స్కూల్ విద్యార్థినికి బహుమతి**



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 23 అక్షరం న్యూస్:** సత్యసాయి ట్రస్ట్ అధ్వర్యంలో టైం మేనేజ్మెంట్ అంశం పై నిర్వహించిన వ్యాస రచనా జిల్లా స్థాయి పోటీలో నోబెల్ హై స్కూల్ విద్యార్థిని పయ్యావుల రష్మిత 9వ తరగతి రెండో బహుమతి సాధించారు. పెద్దవల్లి పట్టణంలోని సత్యసాయి గుడిలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుని చేతులమీదుగా బహుమతి అందుకున్న రశ్మితను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు శ్రీనివాస్.. అభినందిచారు.

## రౌద్రం పుస్తకావిష్కరణ



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 23 అక్షరం న్యూస్:** ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన తెలంగాణ యాస భాషల సాహిత్యం కలిగిన రౌద్రం పుస్తకాలను గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ప్రముఖ విద్యావేత్త ఎన్ ఏసుదాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసుదాసు, జింక మల్లేశం, పడాల శ్రీనివాస్ గౌడ్ రౌద్రం పుస్తకాలను విడుదల చేశారు. సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రొఫెసర్ నతానీయల్, ప్రముఖ వక్తలు ఏ రాజయ్య, బండ శ్రీనివాస్, మార్వడి సుదర్శన్, కర్రె రవీందర్, ఎక్కిరాల రాజు, హరిబాబు, బి శంకర్ ప్రసంగించారు. పుస్తక రచయిత ప్రొఫెసర్ ఏకు తిరుపతిని పలువురు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేషంలో హరిబాబు, భాస్కర్, శంకర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరికి గౌడ సంఘం సంపూర్ణ మద్ధతు

**- గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్..**



**జఫర్‌గడ్, నవంబర్23, అక్షరంన్యూస్ :** జఫర్‌గడ్ మండలంలో పలు గ్రామాలలో గౌడ కమ్యూనిటీ హాల్ లకు నిధులు,రేణుకా ఎల్లమ్మ ఆలయాల నిర్మాణంకు ఆర్థిక సహాయం, వ్యక్తిగత సమస్యల పరిష్కారం, విద్యార్థుల ఉన్నత చదువులకై కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం,ఇలా అనేక రకాలుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ గౌడ కులస్తులకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు కడియం శ్రీహరి అని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో కులవృత్తులు కనుమరుగైనాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వము వచ్చాక కేసిఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రత్యేకంగా గౌడ కులస్తులకు చెట్ల పన్నులు రద్దు చేసి,వైన్ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్,ఎక్స్ గ్రేశియా 5.లక్షలు,కల్లు దుకాణాలు తెరిపించారు. నీరా ప్రాజెక్ట్ నీ చేపట్టారు. హరిత హారంలో భాగంగా తాటి ఈత చెట్ల పెంపకం,50 సంవత్సరాలు దాటిన గౌడులకు 2.016 ఫించన్ అనేక రకాల సంక్షేమ పథకాలను చేపట్టి గౌడ కులస్తులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గౌడులకు అండగా నిలిచిన నాయకుడు కడియం శ్రీహరి. పేద విద్యార్థుల ఉన్నత విద్యకై కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 36.000 పై చిలుకు గౌడ కులస్తుల ఓట్లు ఉన్నాయి. తప్పకుండా ప్రతీ గ్రామంలో గౌడ కుటుంబ సభ్యులందరి తో సమావేశం ఏర్పాటు చేసి కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేసే విధంగా కృషి చేస్తామని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్,మండల అధ్యక్షులు గడ్డం రవీందర్ గౌడ్,జిల్లా నాయకులు గట్టు రమేష్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ గట్టు మనోహర్ గౌడ్, గౌడ సంఘం మండల నాయకులు తాళ్లపల్లి సుభాష్ గౌడ్,గట్టు రమేష్, పట్టపురి కృష్ణ, బైరి నాగరాజు, మేడిపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు హామీలతో అన్ని వర్గాలకు కాంగ్రెస్ భరోసా..

వైరా మండలం గండగలపాడు గ్రామంలో రాందాస్ నాయక్ కి బ్రమ్మరధం పట్టిన జనం..





**ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీల అమలు జరగా లంటే కాంగ్రెస్ కు పట్టం కట్టాలని కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైరా మండల పరిధిలోని గండగల పాడు గ్రామంలో వారు ప్రచారం కొనసాగించారు. ఈసందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అందరికి అండగా ఉంటుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పది రోజుల్లో అధికారంలోకి వస్తుందని, సోనియా గాంధీ ప్రకటించిన హామీలను అమలు చేస్తామని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రిగా రావాలని సిరిసిల్ల కేటీఆర్ లక్ష మెజారిటీతో గెలవాలని...

**రాజన్న సిరిసిల్ల జిల్లా / వీర్నపల్లి మండలం /నవంబర్ 23 (అక్షరం న్యూస్):**

గర్జనపల్లి గ్రామంలోని ఒకటవ వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రిగా రావాలని సిరిసిల్ల కేటీఆర్ లక్ష మెజారిటీతో గెలవాలని సోషల్ మీడియా కన్వీనర్ చిరంజీవి ప్రచారాన్ని నిర్వహించారు.



## కాంగ్రెస్ నాయకులను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ప్రస్తుత డైరెక్టర్ సంకాపురం రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రస్తుత డైరెక్టర్ సంకాపురం రాముడు ఆధ్వర్యంలో అయిజ మున్సిపాలిటీలో నందు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమైన నాయకులు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన్నా రాముడు. అనంతరం అయిజ మండలం కేశవరం గ్రామానికి చెందిన హరి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ లో రాముడన్న ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది. మరయు ఈడిగొని పల్లిఉప సర్పంచ్ గంగన్న రాముడు గ్రామ అభివృద్ధికి రాముడు తో కలిసి పని చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ ఆంజనేయులు,మేడికొండ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశు, చిన్న తాండ్రపాడు ఉప సర్పంచ్ మహేష్ నాయుడు,మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు..



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 23 అక్షరం న్యూస్:** రామగిరి మండలం నవాబ్ పేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు ఏఐసీసీ కార్యదర్శి, మెనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..తొగరి ఓదెలు , శేఖర్ల శంకరయ్య , కట్ట స్వామి , కొక్కుల శంకర్ , రేండ్ల మహేష్ , మబ్బు అనిల్ తదితరులు ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.(ఈ కార్యక్రమంలో నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్రామ శాఖ అయిందల కొమురయ్య , ఉపాధ్యక్షుడు ఇమ్మడిశెట్టి సారయ్య , క్లస్టర్ మెంబర్ మద్దెల భూమయ్య , ఓలపు బాబు , శేఖర్ల కుమార్ వార్డు మెంబర్ , శేఖర్ల తిరుపతి వాడు మెంబర్ రామినేని రవి వార్డ్ మెంబర్ , యూత్ కాంగ్రెస్ గాదం అభిలాష్ , తీగల రాయమల్లు , ఐలి కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా చొరవ : కమిషనర్ శరత్‌చంద్ర




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. గురువారం బూత్ లెవల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ ఇంఫార్మేషన్ స్లిప్పుల, ఓటర్ గైడ్ ల పంపిణీపై, ఆబ్సెంట్, షిఫ్టెడ్ మరియు డెత్ లిస్ట్ విషయ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో ఉరకలు వేస్తున్న కాంగ్రెస్...

- రోజు రోజుకి పెరుగుతున్న భారీ వలసలు...
- మురళి నాయక్ గెలుపు ఖరారంటున్న ప్రజలు...




**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 23/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉరకలు వేస్తుంది.రోజు రోజుకి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టి కాంగ్రెస్ నీడన సేద తీరాలని ముందడుగు వేస్తున్నారు.కాగా గురువారం నాడు బిఆర్ఎస్ రైతు సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణ,రైతు సంఘం కోశాధికారి సింగిరెడ్డి కర్ణాకర్,రైతు సంఘం కార్యదర్శి లింగాల యాకన్న,రైతు సంఘం సభ్యులు ఎర్రంశెట్టి సురేష్ లు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంద ర్భంగా వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. మానుకోట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ తోనే సాధ్యమవుతుందని విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.మురళి నాయక్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతామని,మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ ఆరిద్రపు.శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి,యార.సాగర్,కొనకటి మహేందర్ రెడ్డి,ఎర్రం శెట్టి అశోక్,శేకిడి.సతీష్,సోలపురం విజయ్,అంబటి నాగమల్లు,కొనకటి యాకన్న పాల్గొన్నారు.

# కేసీఆర్ దళిత వ్యతిరేకి




- డీఎస్పీ అధినేత్రి మాయావతి
- లిభాజపా, కాంగ్రెస్,బీఆర్ఎస్ ఎన్నికల వాగ్దానాలు నమ్మొద్దు
- బీసీలకు రిజర్వేషన్ల ఘనత బీఎస్పీదే..
- బీఎస్పీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 23 అక్షరం న్యూస్:** కేసీఆర్ దళిత వ్యతిరేకి అని, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి మండిపడ్డారు. దళితుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం వారిని చిన్న చూపు చూస్తూ, కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, రాజకీయంగా అణగతొక్కుతున్నారని ఆమె ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అణిచివేతకు గురైన వర్గాలకు విద్య,ఉద్యోగ,రాజకీయ అవకాశాలు వచ్చాయని అన్నారు. మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని దేశవ్యాప్తంగా మన్యశ్రీ కాన్షీరామ్ ఉద్యమం చేయడం వల్లే ఓబిసిలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు దక్కాయన్నారు. 1989లో మొదటిసారి తను ఎంపీగా గెలిచాక నాటి వీపీ సింగ్ ప్రభుత్వం తనకు కేంద్ర మంత్రి పదవి ఇస్తానంటే మంత్రి పదవి వద్దు, మండల కమిషన్ అమలు చేయాలని వి.పి సింగ్ ప్రభుత్వం మెడలు వంచి దేశంలో మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయించామని అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కు భారతరత్నను ఇవ్వకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు.బి.ఆర్ అంబేద్కర్,మాన్యశ్రీ కాన్షీరాం చనిపోతే కనీసం సంతాపదినం ప్రకటించలేదని కాంగ్రెస్ ను ఓడించాలన్నారు. దేశంలో బీఎస్పీ అధికారంలోకి వేస్తేనే ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు సెక్టార్ లో రిజర్వేషన్లు లేవన్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్,బిజెపిల పాలనలో బహుజన వర్గాలకు న్యాయం జరగలేదన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం దక్కలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితుల పక్షాన పోరాడుతున్నట్టు బయటకు కనిపిస్తున్నా, కేసీఆర్ మాత్రం దళిత వ్యతిరేకని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంతలా పాలిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దళితుల పక్షపాతి అని చెప్తూనే దళిత వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై,అతని కుమారునిపై పునీత్ పై పోలీసులు అక్రమంగా తప్పుడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా ఆర్థిక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. దేశంలో లంచగొండితనం పెరిగిపోయిందని అన్నారు. యూపీలో బీఎస్పీ నాలుగు సార్లు అధికారంలోకి వచ్చి భూమి లేని పేదలకు భూమి పంచి, లక్షలాదిమంది యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. తెలంగాణలో కూడా బీఎస్పీ అధికారంలోకి వస్తే అటువంటి పథకాలు అమలు చేసి బహుజన మహనీయులు కలలు కన్నా రాజ్యాన్ని నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్,బీజేపిలతో బీఎస్పీ ఒంటరిగా తలపడుతూ పోటీ చేస్తుందని అన్నారు. ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం అందించి సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు. లిదోపిడీ బీఆర్ఎస్ ను ఓడించాలి: డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌లి రాష్టాన్ని దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ఏం సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో బహుజనుల ఓట్లతో గద్దెనెక్కిన కేసీఆర్ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు.

# దూసుకుపోతున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థికి అడుగడుగునా జననీరాజనాలు...!

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, నవంబర్ - 23 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్. కథలాపూర్ మండలంలోని తాండ్రియాల, గంభీర్ పూర్, బొమ్మెన, తక్కెలపల్లి , దూలూరు, కథలాపూర్, సిరికొండ, భూషణ్రావుపేట్, ఊట్పల్లి, పెగ్గర్ల, చింతకుంట గ్రామాలలో రోడ్ షో మరియు ఇంటింటా గడపగడప ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఈ కథలాపూర్ మండలానికి ఒక్క డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదు,సీసీ రోడ్లు లేవు,గురుకులం లేదు,యువతకి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా మత్తు పదార్థాలను బానిసలుగా తయారు చేస్తున్నారు అని అన్నారు.



కానీ నేనొచ్చింది వాళ్ళలాగా చేయడానికి కాదు,నేనొచ్చింది మీకోసం మీకు ఉద్యోగాలు ఇవ్వడానికి,మీ పిల్లలను పై చదువులకు అమెరికా లాంటి దేశాలు పంపాంచడానికి వచ్చాను అని



డా.గోలి మోహన్. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యువకులు మహిళలు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి దయన్నకు ఎదురులేదు-పాలకుర్తి కి తిరుగులేదు

**- నవంబర్30న మనవేలుకు ఇంకు ఉండాలి-డిసెంబర్03న మన చేతిలో పింక్ ఉండాలి**

**- బీఆర్ఎస్వి మరియు టీఎస్-ఓయూ జేఏసి విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు**



**కొడకండ్ల, నవంబర్23(అక్షరం న్యూస్):** కొడకండ్ల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వి మరియు ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల తరపున పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకి మద్దతుగా పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం విద్యార్థి సంఘము నాయకులు మాట్లాడుతూ ఎల్లవేళలా దయన్న అంటే నేనున్నాననే నాయకుడు కావాలా,టూరిస్ట్ గా వచ్చిన వ్యక్తి కావాలా అని నిర్ణయించు కోవలసిన సమయం ఇదని అన్నారు.ఎర్రబెల్లి దయన్నకు ఎదురు లేదు పాలకుర్తికి తిరుగులేదని కరోనా వ్యాధి వచ్చిన సమయంలో భయానక పరిస్థితుల లో నియోజకవర్గంలో కరోనా బారిన పడిన రోగులను ఆదుకోవడానికి దయాకర్ రావు రెమిడి ఇంజక్షన్లు అందించడం జరిగిందని అన్నారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తన ప్రాణాల కంటే నా నియోజకవర్గ ప్రజల ప్రాణాలే ముఖ్యమని హాస్పిటల్ కి వెళ్లి వాళ్లను పరామర్శించి,వారికి కావలసిన మందులను,వైద్యాన్ని అందించాలని కోరిన వ్యక్తి దయగల్ల మారాజు మన దయ్యన్న అని అన్నారు.నియోజకవర్గంలో ఉన్న మహిళలు ఆర్థికంగా ఎదగాలని కుట్టు మిషన్ల శిక్షణ తన సొంత డబ్బులతో ఇప్పించి వారికి కుట్టుమిషన్లను కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందని,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు,నిరుద్యోగులకు ఉద్యోగానికి సంబంధించిన కోచింగును ఇప్పించడం జరిగిందని, వారికి భోజన వసతి హాస్టల్ వసతి కూడా కల్పించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా 20,000 మంది యువకులకు ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా 4.5 కోట్ల డబ్బు ఖర్చుపెట్టి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం జరిగిందని అన్నారు.30వ తేదీన మన వేలుకు ఇంకు ఉండాలి, డిసెంబర్ 3న మన చేతిలో పింక్ ఉండాలని బీఆర్ఎస్వీ మరియు ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ-ఓయూ జేఏసీ చైర్మన్ గోపాల్ దాస్ హరినాథ్,బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అందె రవి కుమార్,బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వేల్పుకొండ వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సుధీర్ కుమార్,బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కడియం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) నవంబర్ 23:** రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని పలువురు యూత్ సభ్యులు ఎమ్మార్పీఎస్ నుండి పెద్దగోని యాదగిరిగౌడ్, గుర్రాల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్ది గ్రామంకు వచ్చిన కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతూ గులాబీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్దఎత్తున యువకులు బీఆర్ఎస్ లో చేరడం అభినందనీయమని అన్నారు. పార్టీలో చేరిన కొయ్యడ జాషువా, ముత్యాల క్లారల్ మార్ఫ్, గుర్రాల అయ్యప్ప, సింగపురం పవన్ లను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పెద్దగోని యాదగిరిగౌడ్, మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లా రెడ్డి, పెద్దగోని ఉప్పలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సత్తయ్య, సీనియర్ నాయకులు రాసమల్ల కొమురయ్య, సింగపురం రవి, గుర్రాల లక్ష్మణ్, గాదేపాక యాదగిరి, పెద్దగోని రాజుగౌడ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల బాలరాజు, జీడికంటి శ్రీనివాస్, రాములు, నీలం రామంజనేయులు, పెద్దగోని రాకేష్, జీడికంటి స్వామి, కొయ్యడ స్వామి, భాస్కర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 23/అక్షరం న్యూస్:** గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం జరగనున్న సీఎం కేసీఆర్ భరోసా ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రామగుండం శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల,సబ్ రిజిస్టర్, సీనియర్ సివిల్ కోర్టు భవన కార్యాలయాలతో పాటు రామగుండం అభివృద్ధికి ఎంతగానో సహకరించిన అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ కి రామగుండం ప్రజలు అఖండ స్వాగతం పలికాలని ఆయన కోరారు.ఈ భారీ బహిరంగ సభకు రామగుండం ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని,విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్న సీఎం కేసీఆర్ కి రాబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు.ఆయన వెంట నగర రామగుండం ఎన్నికల ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి,మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు తదితరులు ఉన్నారు.

## జోరు వర్షంలో..ప్రచార హెూరు.. ఉత్సాహంతో పాల్గొన్న ప్రజలు




**వరంగల్ జిల్లా /కిలావరంగల్ మండలం /అక్షరం న్యూస్:** ఎన్నికల ప్రచారం లో భాగంగా బోల్లికుంటలో వర్షంలో సైతం ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..ఎంపి పసునూరి దయాకర్..అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నాడు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో ఎంపి పసునూరి దయాకర్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు.అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. ఢిల్లీ నుంచి, కర్ణాటక నుంచి వచ్చే పొలిటికల్ టూరిస్ట్ లతో కలిగే ప్రయోజనం శూన్యమని స్పష్టం చేశాడు. సమర్థవంతమైన పాలనను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని పేర్కొన్నారు. సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ఓట్లను అడుగుతున్నది. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నాడు.మరోసారి దీవించండి మరింత అభివృద్ధి చేసి.. మీ పిల్లల భవిష్యత్ కి బాటలు వేస్తానని అన్నాడు.ఎంపి పసునూరి దయాకర్ మాట్లాడుతూ..మంచి మనసున్న వ్యక్తి,అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పరితపించే మన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని మరోసారి భారీ గెలిపించాలని కోరాడు.కాంగ్రెస్,బిజెపి నాయకులు చెప్పే జూట మాటలు నమ్మి మోసపోవద్దని అన్నాడు.ప్రజల సంక్షేమమే పరమావధిగ పనిచేస్తున్న కేసీఆర్ కు మనమంతా మద్దతు తెలపాలని కోరారు. బొల్లికుంట గ్రామంలో వన్ సైడ్ గా కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డి గారికి మెజారిటీ ఇవ్వాలన్నాడు.ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బీజేపీ పార్టీని కోరుకుంటున్నారు

**- బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23/ అక్షరం న్యూస్ :** ప్రజలు భారతీయ జనతా పార్టీకి జై కొడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్ షా కోట్, బైరాగి గూడ, గంధంగూడలలో భారీ రోడ్ షో నిర్వహించారు. శివసాయినగర్, శాఖరగుట్ట, గాంధీనగర్ కాలనీ మీదుగా యాత్రను సాగించారు. అడుగడుగునా బీజేపీపార్టీకి ప్రజలు నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రకాష్ గౌడ్ అవినీతి, కబ్జా వ్యవహారాలను డాక్యుమెంట్లతో సహా నిరూపిస్తానన్నారు. సంక్షేమ పథకాలను అసలైన లబ్ధిదారులకు కాకుండా తన అనుచరులకే ఇప్పించుకున్న మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. ఓటమి భయంతో ఇతర పార్టీల నాయకులను ప్రలోభ పెడుతున్నారని మండిపడ్డారు. మైనారిటీ ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్జన్న సమక్షంలో పలు గ్రామాల నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపెల్లి జిల్లా నవంబర్ 23 అక్షరం న్యూస్:** కాల్వశ్రీరాంపూర్ మండలం, అంకంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల చిరంజీవి(సర్పంచ్), కూన రాజేశం(మాజీ వార్డ్ సభ్యులు), కాంచిన ఓదెలు(వార్డ్ సభ్యులు), రవి(వార్డ్ సభ్యులు), శంకర్, ఆకుల రవి, గట్టయ్య, శ్రీనివాస్, రాజయ్య, వెంకటయ్య, మహేందర్, రాజు రాజేందర్, అనిల్, తిరుపతి, కుమార్, వెంకటేష్, కుమార్, మల్లయ్య, సదయ్య, వేణుకుమార్, కొమురయ్య, రాజేందర్ గార్లతో పాటు పలువురు. పెద్దపల్లి మండలం, అప్పన్నపేట గ్రామానికి చెందిన్నబీజేపీ నాయకులు వేల్పుల శ్రీనివాస్ (బీజేపీ సీనియర్ నాయకులు),అనంతుల శ్రీనివాస్,కామ రాజేందర్,గాండ్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరికి పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు పాల్గొన్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మరియు తదితరులు పాల్గొన్నారు...

## నేడు మంత్రి హరీష్ రావు రోడ్ షో



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 23/అక్షరంన్యూస్:**ఎల్లారెడ్డి నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి హరీష్ రావు రోడ్డు షో ని ర్వహించనున్నారు ప్రజా ఆశీర్వాద ర్యాలీ లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ అ భ్యర్థి జాజాల సురేందర్ కు మద్దతుగా ఎ ల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం మధ్యా హ్నం12 గంటలకు తెలంగాణరాష్ట్ర మంత్రి హరీష్ రావురోడ్డు షో నిర్వహించనున్నారు అనంతరం లింగంపేటకుచేరుకుని మధ్యా హ్నం ఒంటిగంటకు లింగంపేటలో ప్రజా ఆ శీర్వాద ర్యాలీలో పాల్గొంటారని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజ లు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజ యవంతం చేయాలని బీ ఆర్ఎస్ నాయకు లు కోరారు ?.

## నవంబర్ 22,23 తేదీలలో హెూం ఓటింగ్ పోలింగ్ నిర్వహించగా మొత్తం 306 ఓట్లు నమోదు

**- రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ రామగుండం**

**జ్యోతి నగర్ నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ పరిధిలో నవంబర్ 23 గురువారం,చివరి రోజు హెూమ్ ఓటింగ్ కి సంబంధించి 1 ఓటు మాత్రమే పోల్ అవ్వగా,మొత్తం హెూమ్ ఓటింగ్ దరఖాస్తుల సంఖ్య 331 గాను 306 ఓట్లర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని,మిగిలిన 25 ఓటర్ లలో చనిపోయిన వారి సంఖ్య 7 గాను,అందుబాటులో లేని వారి సంఖ్య18 గాను లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీలితెలిపారు.

# బర్రెలక్కపై దాడిని ఖండించండి..

**- బర్రెలక్క కుటుంబానికి రక్షణ కల్పించాలి..**
**- ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్..**

వరంగల్, నెక్కొండ, నవంబర్ 23, అక్షరం న్యూస్: నిరుద్యోగుల ఆవేదనను ప్రజలకు తెలియజేయడానికి కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన బర్రెలక్కపై దాడిని ఖండించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం మర్రికల్ గ్రామం నుంచి నిరుద్యోగుల తరఫున న్యాయం చేయడానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగినటువంటి బర్రెలక్క అలియాస్ శిరీషపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం



నిర్వహిస్తుండగా ఆమెపై ఆమె కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. ఆమె నామినేషన్ వేసినప్పటి నుండి వారి కుటుంబ సభ్యులను ప్రలోభాలకు, వేధింపులకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఒకవైపు మహిళలకు 33% రిజర్వేషన్ అంటూనే నిరుపేద దళిత అమ్మాయి రాజకీయంగా ముందుకు వస్తే ఇలాంటి ఘటనలకు పాల్పడడం దారుణం అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కాలరాయడం సరైనది కాదని అన్నారు ఈ దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని, బర్రెలక్క కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. అమ్మ వేసిన నామినేషన్ను విత్ డ్రా చేసుకోవాలని అనేక విధాలుగా బెదిరిస్తున్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తే ఆమెపై దాడి చేయడం సరికాదన్నారు. బర్రెలక్కకు భారత విద్యార్థి ఫెడరేషన్ నెక్కొండ మండల కమిటీ తరఫున మద్దతుగా నిలుస్తామని అన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం..

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ నవంబర్ 23/ (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తకొండ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బిజెపి ని గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తారని, బలహీన వర్గాలకు ఉపాధి లేకుండా పోతుందని స్పష్టం చేశారు. ప్రజలందరూ నవంబర్ 30 న హస్తం గుర్తుకు ఓటు



వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల స్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ఆనందం, తాళ్లపల్లి అశోక్ ,సుంచు రమేష్, కొత్తకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల కుమారస్వామి, సిద్ధమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ ,పూదరి రవీందర్, సమ్మయ్య, రాయిశెట్టి వానేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల సియుబియు

**-వివి ప్యాట్ ల కు కమీషనింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని**
**-జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల్‌జిల్లాఅయిజ మండలం/నవంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలోఎన్నికలకు సంబంధించి ఈవీఎంల సియుబియు వివి ప్యాట్ ల కు కమీషనింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. అనంతరం గురువారం అలంపూర్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఈవీఎం ఇంజనీర్లతో కలిసి కమిషనింగ్ చేసే విదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఓఏపీఓ లు 31 సెక్టోరియల్ ప్రకారం 31 టేబుల్ ఏర్పాటు చేసి పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్ల ఉన్నాయని వాటికి సంబంధించిన 362 కంట్రోల్ యూనిట్లు 362 బ్యాలెట్ యూనిట్లు కమిషనింగ్ చేసినట్లు తెలిపారు. ఇందుకుగాను 400 మంది సిబ్బంది కమిషనింగ్ లో పాల్గొన్నారని తెలిపారు. వివి ప్యాట్లను హారిజంటల్ మోడ్లో ఉంచాలని సూచించారు. ఈవీఎంల పంపిణీ రోజు ఎన్నికల



సిబ్బంది కి భోజనము,త్రాగునీరు సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మానవపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో పోలింగ్ బూత్ నంబర్ 216 నుండి 220 వరకు కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్లో విద్యుత్తు,ర్యాంపులు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలన్నారు. బిఎల్వోలు ఓటర్ స్లిప్పులను అన్ని పంపిణీ చేశారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పంపిణీ కానీ స్లిప్పులను వారి మొబైల్ లకు ఫోన్ చేసి స్లిప్పులు అందజేయాలని ఆదేశించారు. అనంతరం కొదండాపూర్ జెడ్పిహై స్కూల్ లోని 34,35 పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేసారు. ఓటర్ స్లిప్పులను పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రకళ, ఎస్డిసి సుబ్రహ్మణ్యం,ఆర్ఐ రజనీకాంత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహేష్,బిఎల్వోలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ఇంటింటా కారు గుర్తు ప్రచారం

**-కెసిఆర్ సంక్షేమ పథకాలే మూడోసారి మళ్లీ మా కేసీఆర్ సార్ ప్రభుత్వం అంటున్న ప్రజలు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలో వార్డులో నందు ఇంటింటా కారు గుర్తు ప్రచారం కెసిఆర్ సంక్షేమ పథకాలే మూడోసారి మళ్లీ మా కేసీఆర్ సార్ ప్రభుత్వం అంటున్న ప్రజలు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం జోరుగా. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ మాల నరసింహులు అధ్వర్యంలో ప్రజలతో బి ఆర్ ఎస్ నాయకులతో అభిమానులతో భారీ ఎత్తున ఇంటింటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక అభివృద్ధి సంక్షేమాలు పథకాలను ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్, రైతులకు రైతుబంధు, రైతు బీమా వృద్ధులకు, వికలాంగులకు భరోసా పింఛన్లు,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు మొదలగు ఎన్నో పథకాలను ఇంటింటికి వెళ్లి ఈ పథకాలను ప్రజలకు వివరిస్తూ మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వమే మళ్ళీ రావాలని మళ్లీ అభివృద్ధిని సాధించుకుందామని అంటూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు అన్న కు కార్ గుర్తును ప్రచారం చేస్తూ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. అలాగే అలంపూర్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకొని అలంపూర్ నియోజకవర్గాన్ని మొత్తాన్ని మరింత అభివృద్ధి సాధించుకుందాని ప్రజలకు తెలియజేసిన అయిజ బి ఆర్ ఎస్ నాయకులు పూడూరు నరసింహులు,గిర్ని చంద్ర,మాజీ వార్డు మెంబర్ నగేష్, సోషల్ మీడియా మాల వీరేష్, రామాంజనేయులు,నేశా భీమేష్,నేస వెంకటేష్,నేసా భీమేశ్, మరియు 9వ వార్డు సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు నందు బిఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

**-14వ వార్డు కౌన్సిలర్ సీఎం సురేష్ ఆధ్వర్యంలోవార్డు నందు ఇంటింటి ప్రచారం**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ పట్టణం 14వ వార్డు నందు బిఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు తరపున ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఆదేశానుసారం 14వ వార్డు కౌన్సిలర్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో 14వ వార్డు నందు ఇంటింటి ప్రచారం బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టినటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరిస్తూ తదుపరి ఎన్నికల మేనిఫెస్టోలో నూతనంగా పొందుపరిచినటువంటి పథకాల గురించి ప్రజలకు సవివరంగా వివరిస్తూ అవగాహన పరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మౌలలి,నాగరాజు,బ్లెండర్ నాగరాజు, లంబు నాగరాజు,సలీం, మైబు, చాకలి రమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపు

**- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్23 /అక్షరం న్యూస్:** మండల పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి. అనంతరం నా ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నా వివిధ గ్రామాల లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ గ్రామాన ప్రచార యాత్రతో పార్టీ చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని భారీ మెజార్టీతో విజేడును గెలిపించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ప్రజలకు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని బింగి దొడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. మన అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఓటు వేసి వేయించాలన్నారు. సారు కారు సర్కారు అనే నినాదంతో కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వివిధ చైర్మన్లు,సర్పంచులు,ఎంపిటిసిలు,వార్డు కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగి.. "హస్తం" గూటికి చేరిన సర్పంచ్

- మొన్న కొత్తకొండ, నిన్న కొత్తపల్లి, నేడు భీమదేవరపల్లి..
- కాంగ్రెస్‌లోకి సర్పంచ్ ల వరస చేరికలు..
- భీమదేవరపల్లి లో బి ఆర్ ఎస్ కు షాక్...!



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23 (అక్షరం న్యూస్):** భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ సాతూరి స్వాతి హస్తం గూటికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం నాడు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమక్షంలో తన అనుచరులతో సహ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూపిస్తున్నారని,పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకొని బిఆర్ఎస్ కుటుంబ పాలనను అంతం చేస్తామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందులో వార్డు సభ్యులు తాళ్ళపల్లి భిక్షపతి, పోలు అశోక్, నాయకులు తాళ్ళపల్లి సదానందం, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, చందరాజు శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల కుమార స్వామి, మాచర్ల సదానందం, శాగంటి వేంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కొత్తగూడెంలో అభివృద్ధి అంటేనే వనమా"

- కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వనమా ను అఖండ మెజార్టీతో గెలిపించాలి చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి
- 6వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి కాపు కృష్ణ దంపతులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.23/ అక్షరం న్యూస్:**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ మరియు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మరియు టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ దంపతులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు ప్రచార కార్యక్రమం ముమ్మరం చేశారు. ప్రచారం లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ వనమా గెలుపుకై పాంప్లెట్లు అందజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే గా కొత్తగూడెం మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని ,దాన్లో భాగంగానే సెంట్రల్ లైటింగ్స్, సిసి రోడ్లు ,సైడ్ డ్రైన్స్ ,బిడి పార్కులు , మొదలగు అభివృద్ధి పనులను చేసారని, కంటి ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి మీ ముందు వచ్చే అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వనమా వెంకటేశ్వరరావుని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, అటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని, కారు గుర్తుపై ఓటు వేయాలని వారు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆరో వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం మంగళపల్లిలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి సుదర్శన్, పార్నంది హరీష్, మహిళ నాయకురాలు ఎమునూరి శ్వేత ల ఆధ్వర్యంలో ఏనుగు గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ అభ్యర్థి పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నడిగోడి నరేష్, బుసుమల్ల రాజు, బోనగిరి సుదర్శన్, పార్నంది హరీష్, కనకం సంపత్, ఏమునూరు శ్వేత, బోనగిరి అజయ్,అంబాల అజయ్, అబ్బాస్, పార్నంది అన్వేష్, పాల్గొన్నారు.

## దమ్ముంటే కాంగ్రెస్ గెలుపును ఆపుకోండి...

-కరకగూడెం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించిన పాయం వెంకటేశ్వర్లు..

-భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు..

**- పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సంచల వ్యాఖ్యలు..**



**కరకగూడెం, నవంబర్ 23, (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించిన టిడిపి సీపీఐ టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు.మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి,ఇందిరమ్మఇండ్లు,యువ వికాసం,చేయూత మరియు వివిధ డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు.గతంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు,ఇసుక దందాలు, సెటిల్మెంట్లు చేసి తాను అభివృద్ధి చెందారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అదేవిధంగా తనను బలపరిచిన మిత్ర పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎక్స్ మినిస్టర్, ఏఐసీసీ ఇంచార్జ్ ఎన్ హెచ్ శివ శంకర్ రెడ్డి, చిక్బల్లాపూర్ జిల్లా అధ్యక్షులు %ఎఅ%. కేశవ రెడ్డి, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బోల్లోజు అయోధ్య,నియోజక వర్గ కార్యదర్శి పుల్లారెడ్డి,సమత్ భట్టుపల్లి సర్పంచ్,నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి,సీనియర్ నాయకులు తిరుపతయ్య, యర్ర సురేష్ , గోగ్గలి రవి, జలగం కృష్ణ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# కేసీఆర్ సంక్షేమపథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయి

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి: జాజాల సురేందర్**





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 23/ అక్షరం న్యూస్:**బీఆర్ఎస్ ప్రభుత్వం తెలం గాణ ప్రజలకు అందించిన సంక్షేమ పథకా లే బిఆర్ఎస్ ను తిరిగి గెలిపిస్తాయని ఎ ల్లారెడ్డి ఎమ్మెల్యే బిఆర్ ఎస్ అభ్యర్థి జా జాల సురేందర్ అన్నారు గురువారం ఎల్లా రెడ్డి నియోజకవర్గంలోని సదాశివ నగర్ మండలంలో ఆయన తన ప్రచారాన్ని చే పట్టారు ఈ సందర్భంగా ఆయనకు గ్రామ స్తులు పార్టీ శ్రేణులు భారీఎత్తున మహిళ లు బోనాలతో డప్పు చప్పుడ్ల మధ్య మంగ ళ హారతులతో బొట్టు తిలకం దిద్ది నీరాజ నం పలికారు గ్రామస్తులను ఉద్దేశించి మా ట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలుకేవలం తెలంగాణ రాష్ట్రం లోనే అమలవుతున్నాయని తెలంగాణ ప్ర జలు వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ బిజెపి పార్టీల మోసపూరిత మాటలను నమ్మవద్ద ని సూచించారు సమైక్యాంధ్రలో కాంగ్రెస్ పా లించిన రోజుల్లో వ్యవసాయం కరెంటు పరి స్థితి ఏ విధంగా ఉండేదో రైతులు ఒక్కసారి గ్రహించాలని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయానికి 24 గం టల ఉచిత కరెంటురైతుబంధు రైతుబీమా సౌకర్యాలను కల్పించి రైతులకు సమయా నికి విత్తనాలు ఎరువులను అందించి రైతు లు పండించిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్ర భుత్వమే కొనుగోలు చేస్తుందని సూచించా రు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు క ష్టాలు తప్పవని అన్నారు బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అధికారం లోకి వచ్చిన వెంటనే రైతుబంధు సహాయా న్ని16 వేలను విడతల వారీగా అందజే స్తామని అన్నారు తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు నెలకు సౌభాగ్య లక్ష్మి పథ కం ద్వారా మూడు వేలరూపాయలను అం దిస్తామని అన్నారు గ్యాస్ సిలిండర్ ను 40 0కే అందిస్తామని తెలిపారు నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో త నను గెలిపించాలని కోరారుఈకార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యక ర్తలు గ్రామస్తు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమ్మూరి గెలుపు కోసం కూతురి ప్రచారం...

**- కేసిరెడ్డి పల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ సాయి ప్రియాంక రెడ్డి...**



**బచ్చన్నపేట/ నవంబర్ 22/ అక్షరం న్యూస్:** జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం తన కూతురు డాక్టర్ సాయి ప్రియాంక రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువైందని, అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలన లో సాధ్యమౌతుందని ధీమా వ్యక్తం చేశారు. పెన్షన్ల పెంపు, ఏకకాలంలో రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తుందని, రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు 16 వేల రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేరుస్తుందని, అందుకోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చేతి గుర్తుకు ఓటేసి కొమ్మూరి ప్రతాపరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాల్నే రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు గాలి కృష్ణ, బాల్నే రమేష్, ఇమ్మడి తిరుపతి రెడ్డి, ఇమ్మడి మహేందర్ రెడ్డి, చింతల ఎల్లారెడ్డి, తాళ్లపల్లి సందీప్ గౌడ్, తుడుం చంద్రయ్య, ఇమ్మడి అంజిరెడ్డి, బైరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్‌గా కట్ల రంగారావు...



**ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్):** వైరా మండలం వైరా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగా రావు ను రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ క్యాంపియన్ కమిటీ జాయింట్ కన్వీనర్ గా నియమించారు. ప్రచార కమిటీలో జాయింట్ కన్వీనర్ గా నియమించ నియమించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి రేణుక చౌదరి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు రంగారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒప్పో చెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని అన్నారు. కమిటీ జాయింట్ కన్వీనర్ గా నియమించటం పట్ల కట్ల నాగరాజు కట్ల శ్రీకాంత్ సూతకాని జైపాల్ బొర్రా

# బీఆర్ఎస్ పార్టీని ఓడించాలి.. కుటుంబ పాలన కొల్లగొట్టాలి...!

**- దోపిడి వ్యవస్థను ఓడించాలని కూరపాటి వెంకట్ నారాయణ పిలుపునిచ్చారు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 23 (అక్షరం న్యూస్):** కొట్లాడి అనేక త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ, వారసత్వ సంపదగా నిర్మాణం చేస్తున్న చంద్రశేఖర రావు పార్టీని ఆయన దోపిడి వ్యవస్థను ఓడించాలని తెలంగాణ పీపుల్స్ జాక్ వేములవాడ లో పత్రికల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ కాకతీయ విశ్వ విద్యాలయం, తెలంగాణ పీపుల్స్ జాక్ బాధ్యులు మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గం దశాబ్దాలం తరబడి ఒకే సామాజిక వర్గానికి వారసత్వ సంపదగా ఏర్పరచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని రాజ్యాంగ విలువలను ఖాతరు చేయడం లేదని ఇలాంటి దొరహంకారం హాజరికపు వ్యవస్థను ఓటు ద్వారా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ప్రజలను విద్యకు వైద్యానికి ఉపాధి ఉద్యోగాలకు దూరం చేసింద్రని ఇలాంటి దోపిడీ వ్యవస్థలను పెంచుకుంటున్న బీఆర్ఎస్ నాయకులను ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు దోపిడి కార్పొరేట్ సంస్థలుగా ఎదిగిపోతున్నారు వందల కొద్దీ ఎకరాల భూములను సొంతం చేసుకుంటున్నారు. ఫామ్ హౌస్ లు , కార్పొరేటు వ్యాపారాలు వేలకోట్ల రూపాయల కాంట్రాక్టులు ఈ దోపిడి నాయకుల వశమైనాయని. కల్వకుంట్ల ఫ్యామిలీకి తెలంగాణ ఒక ప్రైవేటు ప్రాపర్టీగా మార్చుకుంటున్నారన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను మూసివేస్తున్నారు వైద్య సంస్థలకు మందులు ఇతర సౌకర్యాలు లేకుండా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి కల్వకుంట్ల వారికి, వారి బంధువులకే కీలక పదవులలో ఉద్యోగాలు ఇచ్చుకొని వేలకోట్ల ప్రజాధనాన్ని కొల్ల గొట్టి నిరుద్యోగుల భవిష్యత్తును అంధకారం చేసింద్రని , రైతుల భూములను ధరణి ద్వారా పూర్వపు జమీందారులకు దానధర్మం చేసిందని దుయ్యబట్టారు.

మద్యం వ్యాపారాన్ని 500% పెంచి రాష్ట్రాన్ని దేశంలోని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన వ్రత చంద్రశేఖర రావు కి దక్కుతుందన్నారు. 10 సంవత్సరాల్లోనే రాష్ట్రానికి 6 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి నాలుగు కోట్ల ప్రజలపై భారం మోపి డీజిల్ పెట్రోల్ గ్యాస్ రిజిస్ట్రేషన్ వాహనాల ఫీజు అపరాధ రుసుములు పెంచి పేద ప్రజల నుండి వసూలు చేసి అప్పులపైన ప్రతినెల 4 వేల కోట్ల రూపాయల వడ్డీలు కడుతున్నారు.

తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య గారు మాట్లాడుతూ ఈ సాధారణ ఎన్నికల్లో ఈ దోపిడి పార్టీలను కార్పొరేట్ వ్యాపారాలు చేసే పార్టీలను నాయకులను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.

విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి సిరిసిల్ల జిల్లా బొజ్జ కనకయ్య , జర్నలిస్టు యూనియన్ బాధ్యులు బుచ్చి రాములు సకినాల అంజయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి: ఎమ్మెల్యే చల్లా

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరువు తెచ్చుకున్న అభ్యర్థి, అతను మళ్ళీ వాపస్ వెళ్తాడు.**

**-మీకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకుడిని,మీ కష్టాల్లో తోడుగా ఉన్న నాయకుడిని..**



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 23/అక్షరం న్యూస్:** సంగెం మండలంలోని షాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్న పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో 6 గ్యారెంటీ పథకాలు చెప్పుతున్నరని,కానీ కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని,నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక పక్క నియోజకవర్గం నుండి అరువు తెచ్చుకున్నారని,తెచ్చుకున్న అరువు మళ్ళీ వాపస్ పోతారాని,మీకు ఎల్లప్పుడూ గత 15 ఏండ్ల గా అండగా ఉన్నాని,నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మరోసారి ఆశీర్వదిస్తే కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తామని,పేదవారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఎన్నికల అనంతరం ప్రతి ఆడ బిడ్డ అకౌంట్ లో డబ్బులు వేస్తామని అన్నారు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గతంలో నర్సంపేట లో రెండు సార్లు ఓడిపోయి, పచ్చిమ నియోజకవర్గంకు వచ్చారని,అక్కడ ఆ ప్రాంత ప్రజలు తరిమికొట్టితే నర్సంపేట మళ్ళీ వాపస్ పోయాడని, ఎన్నికలు రాగానే మళ్ళీ మన నియోజకవర్గంకు వచ్చారని అన్నారు. అంతకుముందు తాము గెలిచిన నియోజకవర్గాల్లో ఏమి చేశారో చెప్పాలాని,ఇక్కడకు వచ్చి ఏమి చేస్తారో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు.గత పదేండ్లుగా నేను చేసిన ప్రగతిని చూసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు,ఎంపీపీ కందగట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# సమాజానికి అండగా "ఆర్జేసి"ఎన్.సి.సి.విద్యార్థులు...

**- ఫ్లాగ్ డే సందర్భ%శీ%గా విరాళాల సేకరణ...**

**- ఆర్మీ రిలీఫ్ ఫండ్ కు అందించేలా నిర్ణయం..**

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**





**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్):** అనేక విపత్తులు, ఆపత్కాలంలో సమాజానికి అండగా నిలుస్తున్న ఖమ్మం ఆర్జేసి కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులు తాజాగా తమకు పెద్ద పండుగ అయిన్ ఫ్లాగ్ డే సందర్భంగా గురువారం మరో కార్యక్రమాన్ని చేపట్టారు.దేశ రక్షణ లో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించే ఆర్మీ ఉద్యోగులకు, ఆర్థిక స్థోమత లేక పోవడం వల్ల చదువుకు దూరమయ్యే సరస్వతీ పుత్రుల కు అండగా నిలవాలని తలచారు.అనుకున్నదే తడవుగా తమ నిర్ణయాన్ని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ కు తెలియజేసి ఆయన సూచనల మేరకు విరాళాలు సేకరించి ఎన్.సి.సి. ఉన్నత అధికారులకు అందజేశారు.వారి ద్వారా సేకరించి న విరాళాలను ఆర్మీ రిలీఫ్ ఫండ్ కు,నిరుపేద విద్యార్థులకు అందజేయనున్నట్లు విద్యార్థులు తెలిపారు. కాగా విద్యార్థులు చేపట్టి న ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తన విరాళాన్ని అందించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులు గతంలో కూడా అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా పలు సందర్భాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కళాశాల ఎన్.సి.సి. అధికారి టి.గౌతమితో పాటు క్యాడెట్ల ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఇటువం టి కార్యక్రమాలు నిర్వహించేందుకు యాజమాన్యం విద్యార్థులకు ఎల్ల వేళలా అండగా ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్జే సి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాపు ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి అధికారులకు గ్రామస్థుల ఫిర్యాదు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), నవంబరు 23:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రంలోని కంచనపల్లి రోడ్డు రైల్వే గేటు సమీపం లో వైన్స్ షాపు ఏర్పాటు చేయకుండ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గ్రామస్థులు జిల్లా కలెక్టర్ పాటు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఆర్ అండ్ బీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రఘునాథపల్లి-కంచనపల్లి వంద పీట్ల రోడ్డు స్థలం వద్ద నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రజలకు, ప్రయాణీకులకు ఇబ్బందులు కలిగేటట్టు వైన్స్ షాపు ఏర్పాటు చేయడం సమంజసం కాదని, వెంటనే వైన్స్ షాపు ఏర్పాటు చేయకుండ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. రైల్వే గేటు సమీపంలో ఉండడం, ప్రతి గురువారం ఈ ప్రదేశంలో నిర్వహించే సంతకు వచ్చే మహిళలు, చిరు వ్యాపారస్థులు వైన్స్ షాపు ఏర్పాటుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అధికారులు గమనించి వైన్ షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు గ్రామస్తులు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు,

## కన్నేపల్లిలో పోలీసులపై దాడి చేసిన దుర్గం చిన్నయ్య అనుచరులు

- అనేక సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు




**మంచిర్యాలబ్యూరో,నవంబరు24, (అక్షరం న్యూస్) :** జిల్లాలోని బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో గల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనుచరులు గురువారం అధికార దాహంతో పోలీసులపైనే దాడి చేశారు.ఆ క్రమంలో చూస్తే.. బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలంలో గల వీరాపూర్ లోని ఎల్లాకుల మల్లయ్య అనే వ్యక్తి ఒక విషయంలో పోలీసులకు సమాచారం అందవేశారు.అయితే వాళ్ల ఇంటికి కొంతమంది బిఆర్ఎస్ నాయకులు వచ్చి దాడికి పాల్పడుతున్నట్లు అతను 100కు డయల్ చేయడంతో పాటు ఆ సమాచారం అందించారు.దాంతో బ్లూ కోర్టు సిబ్బంది అక్కడికి వెంటనే చేరుకున్నారు. అయితే అక్కడి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్న తరుణంలో ఆ గ్రామ సర్పంచ్ జిల్లాల అశోక్ ఆయన కొడుకు మహేష్ మరికొందరు వ్యక్తులు కలిసి దాడికి దిగి వాళ్ళయొక్క వాహనాన్ని సైతం ధ్వంసం చేశారు.అక్కడికి వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ తులసిరాములపై కూడా వాళ్లు ఏకంగా దాడి చేశారు.అంతేకాకుండా పోలీసులు యొక్క ట్యాబ్ లాక్కొని వాళ్ళ యొక్క బైకును కూడా ధ్వంసం చేశారు.ఈ నేపథ్యంలోనే పోలీసులు సెక్షన్ 353,188 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ బాధితులతో పోలీసులు మాట్లాడుతుండగా..అశోక్ గౌడ్,మహేష్ పోలీసులపై దాడికి పాల్పడినట్లు పోలీసుల ఆవేదన వ్యక్తం చేశారు.ఆ దాడిలో కింద పడేసి తొక్కరని పోలీసులు బిచ్చగాళ్లు, కుక్కలని ఇష్టం వచ్చినట్లు వాళ్ల నోటికి వచ్చిన మాదిరిగా క్షమించరాని విధంగా తిట్టారని వాపోయారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు ఎవరేం చేయలేరని దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ సంఘటనలో అక్కడి వ్యక్తులు దాడిని ఆపడం వల్లనే పోలీసులు బతికిబయటపడినట్లు తెలిపారు.